# వాస్తవ శాస్త్ర దర్శనము



ద్వితీయ సంచిక

- పల్యావర్ఝుల శ్రీరామకృష్ణ శర్మ

# వాస్తవ శాస్త్రదర్శనము

**వాస్తు - జ్యోతిషము - ధర్మశాస్త్రము** **e - పత్రిక**

అందరకూ సహృదయనమస్సులు....

**ఈ నెల 15 వ తేదీ నుండి "వాస్తవశాస్త్రదర్శనము" ద్వారా ఫేస్‌బుక్ (Face Book) పత్రిక ప్రారంభము చేయుచున్నాను.**

**వాస్తు -జ్యోతిషము - ధర్మశాస్త్రమునకు సంబంధించిన యదార్థమైన, ఋషిప్రోక్తమైన ఆధారముల ద్వారా వ్యాసములతో కూడిన కరపత్రము(పత్రిక) ద్వారా అందరకూ తెలియచేయాలనే ఉద్దేశ్యముతో చేయుచున్న చిన్నప్రయత్నము.**

1. ఇందులో అందరకూ అవకాశముకలదు.
2. పైన తెలిపిన 3 శాస్త్రములయందు ప్రావీణ్యముకలవారు మీమీ వ్యాసములు పంపవచ్చు ను.
3. మీరుపంపే వ్యాసములు ఋషులు తెలిపిన విషయాలు అయుండాలి.
4. స్తుతి – సుత్తిలేకుండా బల్ల గుద్దినట్టు వ్యాసములు ఉండాలి. (అవసరాన్నిబట్టి సవాల్ కూడా చేయవచ్చును.)
5. సుమారు 8 పేజీలుగా ఎ 4 పేపర్లు ఉండే విధముగా ప్రిపేర్ చేస్తున్నాము.
6. వ్యాసములు 2 పేజీలు మించరాదు.(ఒకవేళ పెరిగితే వచ్చేసంచికలో సశేషం వేయబడు తుంది.)
7. వ్యాసములు పంపేవారు అనుస్క్రిప్ట్ 7 వెర్షన్‌లో టైపు చేసి vvvk711@gmail.com పంపాలి.
8. మా సభ్యులు నిర్ణయించిన ఉత్తమవ్యాసానికి తగిన బహుమతి అందచేయబడును.
9. తుదినిర్ణయము మాకు మాత్రమే ఉంటుంది.
10. వ్యాసములపై ఉత్తర ప్రత్యుత్తరములకు తావుండదు.
11. వ్యాసములు పంపేవారు పూర్తి చిరునామా,సెల్,మెయిల్‌తో పూర్తి వివరములు పంప గలరు.
12. ఇంకనూ చేర్పులు,మార్పులు చేయుఅధికారములు మాకుమాత్రమే ఉంటాయి.

గమనిక: ప్రతీ శనివారము ఉదయం 6.00 లకు మీ ముందుకువస్తుంది.

వివరాలకు:
వాస్తు విద్యా విజ్ఞాన కేంద్రము,
తాడేపల్లిగూడెం. 9849252017 కు
సంప్రదించవచ్చును.

సంపాదకీయం । అందరకూ సహృదయనమస్సులు....

**వాస్తవశాస్త్రదర్శనము** అను ఈ ఇ- పత్రిక ప్రారంభించుటకు భగవత్సంకల్పముగా భావిస్తున్నాను. నాకు 40 సంవత్స రాలు పూర్తయి 41 లోనికి అడుగుపెట్టాను. ఇప్పటి వరకు నా జీవితంలో జరిగిన అనేక సంఘటనలు, ఘటనలు, ప్రతిఘట నలు ఒకటేమిటి మనిషి జీవితంలో ఏది జరిగితే ఓర్చుకోగలడో, ఏది జరిగితే ఓర్చుకోలేడో అవి అన్నీ నాజీవితంలో జరిగాయి.

నా జీవితంలో జరిగిన ప్రతి సంఘటన నన్ను ఒక మెట్టు పైనే కూర్చోబెట్టింది గానీ, దిగజారిపోనీయలేదు. ఒక్కో ఘటన వెనుక ఒక్కో మైలురాయిని దాటుతూ ధీటుగా ఎదుర్కొంటూ వచ్చాను. ఎవరు ఎంతకు తెగించినా ప్రతిఘటిస్తూ, ఆఖరుకు మరణాన్ని కూడా దాటుకుంటూ వచ్చాను. ఇంత జరుగుతున్నా ఏనాడు నేను ఆచరించే ధర్మాన్ని, న్యాయాన్ని, సత్యాన్ని వదల్లేదు. నేను తినడానికి లేనప్పుడు కూడా తప్పుడుమార్గాన్ని ఎంచుకోలేదు. అదే నన్ను అందరి ముందు తలెత్తుకునేలా నిలబెట్టింది. ఇదంతా భగవత్సంకల్పం కాక మరేమిటి.

నాది పురోహిత వృత్తి, జ్యోతిషం వాస్తు ప్రవృత్తి, పంచాంగంవ్యాపకం. ధార్మికం నా ధర్మం. ఇదే నేనుపాటించే సూత్రములు. ఏ వృత్తిలోనైనా నేను చెప్పేది ఒక్కటే అదే సత్యము. రాజకీయ నాయకుల నుండి పత్రికా సంపాదకులవరకూ, టీవీ వాళ్ల నుండి ఫేస్‌బుక్ వీరుల వరకూ, పండితుల నుండి పురోహితుల వరకూ ఇలాఅందరితో గొడవపడినవాడినే. కానీ ఒకటి నిజం ఎవరితో గొడవపడినా చాటుకుండా కాదురా ఎదురుగా పోరాడుకుందాం అంటే అందరూ పారిపోయేవారే గానీ, నిలపడినవాడు ఒక్కడూ లేడు. ఆఖరుకు నాస్తిక,హేతువాద లాంటి వారితో కూడా పోరాడినవాడినే. ఐతే ఎప్పుడూ వెనుకడుగేయలేదు. ఇదంతా నా గొప్పదనము కాదు, నను కన్న అమ్మనాన్నది, మరియు నేను నేర్చుకున్న సత్యానిది. అదే నన్ను నడిపించే దైవము అయినది.

ఇలా నా ప్రయాణములో ఎన్నో మార్పులు, చేర్పులు. ఇదంతా ఎందుకు మీతో చెప్తున్నానంటే, ఎందుకోసము ఈ ఇ - పత్రిక పెట్టానో మీకు తెలియాల్సిన అవసరం ఉన్నది కనుక. అలా తెలిస్తేనే ఉన్న విషయాన్ని మీ ముందుంచినప్పుడు మీకు అర్థమవుతుంది, లేక పోతే అర్థముకాదు.

ప్రస్తుతము ఏ టీవీలు చూసినా, ఏ పేపరు, ఏ పత్రిక చూసినా అందులో సత్యమెంత, అసత్యమెంత అనేది మనకు తెలుసుకోవడం కష్టం. ఎక్కడ చూసినా అసత్య సిద్ధాంతాలే కానీ నిజమైన సిద్ధాంతాలు ఒక్కటీ కానరావట్లేదు. ప్రధానంగా మనిషి మనుగడకు, మంచి చెడులకు ఆధారమైన వాస్తు, జ్యోతిష, తదితర విషయాలలో ఎక్కడ చూసినా అవినీతి, అసత్యమయము. ముఖ్యంగా టీవీల వల్ల మన శాస్త్రములు పాడయిపోయాయి. దానిని బ్రతికించే నాథుళ్లు కనపడడంలేదు. పోనీ మాలాంటివాళ్లము కృషి చేస్తున్నా అవకాశము ఇచ్చేనాథుడు ఒక్కడూలేడు. పోనీ మనమే ఒక ఛానల్ పెడదామా అంటే తగిన ధన వనరులు లేవు. ఒకవేళ పుస్తకాలు వేసి పంచుదామన్నా ధనప్రవాహంలో కొట్టుకుపోవాల్సిందేకానీ ప్రయోజనమ్ లేదు.

అందుకే నా ఫేస్‌బుక్ ను ఆధారముగా చేసుకుని, క్రొత్త పేజీని తయారు చేసి మీ అందరకూ వాస్తు, జ్యోతిష, ధర్మశాస్త్రములలోని విషయాలను ఏది సత్యమో, ఏది అసత్యమో, ఏది మంచిదో ఏది మంచిదికాదో ఖచ్చితముగా తెలియచేయాలనే తలంపుతో మీ ముందుకు వచ్చినదే మన " వాస్తవ శాస్త్ర దర్శనము" .

వాస్తవాన్ని వాస్తవంగా తెలుసుకోవాలి అదే శాస్త్రము, అట్టి శాస్త్రమును మీకు కళ్లకు కట్టినట్టు చూపించడమే దర్శనమ్. అందుకే ఈ ఇ -పత్రిక కు " వాస్తవ శాస్త్ర దర్శనము" పేరు పెట్టడము జరిగినది.

గత వారం పేరు కోసం నా psrkrishna facebook లో కొందరు కొన్ని పేర్లు సూచించారు. కానీ నాకు ఏవీ రుచించలేదు. ఐతే మా facebook మిత్రులు సూచించిన కొన్నిటిని క్రోడీకరించి, మిళితం చేసి ఈ పేరును పెట్టడం జరిగినది. చాలామంది facebook లను, పనికిరాని వాటికి ఉపయోగిస్తు న్నారు కానీ, ప్రజలను విద్యావంతులను, ఆలోచనా పరులను చేయడానికి ఉపయోగపడడం లేదు.

**facebook లో ఎవరు ఎవరూ తెలియదు. కానీ మనం అందరం ఒకే కుటుంబం. నేటి నుండి**

ప్రారంభమైన ప్రయాణం మన కందరకూ శాస్త్ర జ్యోతిని వాస్తవంగా దర్శించాలని కోరుతున్నాను. నాయీ ప్రయత్నములో ఎప్పటికప్పుడు మంచి సూచనలతో ముందుకు తీసుకు వెళుతున్న మా మిత్రులు, ఎందరో పండితులను వెలుగులోకి తీసుకువచ్చిన మోహన్‌పబ్లికేషన్ అధినేత శ్రీఆకుల రామచంద్రరావు గారికి భగవంతుడు ఆయురారోగ్యాలు, లక్ష్మీ అనుగ్రహాన్ని కలిగించాలని కోరుతున్నాను.

అలానే నేను చేసే ప్రతీ కృషిలో వెన్నంటి సహకరించే నా శ్రీమతి వేంకటసత్యలలితాఫణిలక్ష్మి, నా కుమారుడు చి॥ షణ్ముఖ కపీశ్వర లకు మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరుతూ

మీ - పళ్లావఝ్ఝుల శ్రీరామకృష్ణ శర్మ

వాస్తు విద్యా విజ్ఞాన కేంద్రము

## వచ్చే సంచికలో

## రాజధాని శంకుస్థాపన

ముహూర్తముపై విశేష వివరణతో కూడిన ప్రత్యేక వ్యాసము

వాస్తులో ఉన్న అంశాలలు ప్రస్తుతము ఏ విధముగా ఉన్నాయి.

కొన్ని నక్షత్రాలలో వివాహము ఎందుకు నిషేధించారు

అవి జరుగుతాయా ?జరగవా ?

ఇలా ఎన్నో విశేషాలు

**25 శనివారము**

**ఉదయం 6.00 లకు**

**తప్పక చూడండి.**

fb : VastavaSastraDarsanam

# వంటగదులను ఏవిధానముగా నిర్మించుకోవాలి

ఏ. మోహనరావు
ఎం.ఏ జ్యోతిషం, శ్రీకాకుళం

వంటగదులు విషయంలో శాస్త్రం చక్కని వివరణ యిచ్చింది. వంటగదులు సింహద్వార నిర్ణయాన్ని బట్టి మారుతూంటాయి. అన్ని సింహద్వార ములవార్కి ఆగ్నేయము పనిచేయదు. ఈ వంటగదుల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోమంది శాస్త్రము.

అదెలాగో చూద్దాం. వంట అనేది శుచి,శుభ్రతతో – మానసికంగా మంచి ఆలోచనతో చేయాలి. అలా చేసిన ఆహారము మనకు ఆలోచన,ఆరోగ్యాన్ని యిస్తుంది. వండే సమయంలోనూ, తినే సమయంలోనూ ఇతరుల లేదా దోషదృష్టి ఆహార పదార్థాలపై పడరాదు. ఒకవేళ దృష్టిదోషము ఆహారంపై పడితే అట్టి ఆహారము తినే వారికి బలాన్ని ఇవ్వదు మరియు ఆరోగ్యపరముగా దోషములు క్రమేపీఏర్పడతాయి. అందుకనే పూర్వకాలంలో వంటగదులు వెనుకభాగములో ఉండేవి. అందువల్ల మన ఇంటికి వచ్చిన వారి దృష్టి ఆహారాలపై పడేది కాదు. కానీనేడు సింహద్వారానికి ముందుభాగములో ఏర్పాటుచేస్తున్నారు. ఇంటికి వచ్చిన వారి దృష్టి మనంవండే పదార్థములపైపడి తిన్నతరువాత మంచి ఆరోగ్యము, ఆలోచన ఇవ్వట్లేదు. ప్రస్తుతం మనిషియొక్క ఆరోగ్యము, ఆలోచన చాలాతేడాగా ఉన్నాయి, మంచికి చెడుకు తేడా కనిపెట్టలేనివారుగా మిగిలిపోతున్నారు. ఇదంతా తినేపదార్థములపై దృష్టిపడిన ప్రభావమే.

ఇక వంటగదులు నిర్మాణమునకు గల విశేషాలను చేద్దాం. ఇంటియొక్క సింహ ద్వారము నుండి వెనుక(దొడ్డి & పెరటి) భాగము వరకు 3 భాగాలుగా ఏర్పాటు చేసుకోవాలి. ఇలా చేయగా 1 వ భాగం దేవభాగము, 2 వ భాగం గంధర్వభాగము, 3 వ భాగం మనుష్యభాగములుగా ఏర్పడును. ఈ విధానమును గృహభాగత్రయ ము అంటారు. వాస్తులో ఇది చాలా ప్రధాన విషయము దీనిగురించి తెలిస్తే గాని వాస్తుచెప్పుటకు ఆ పండితుడు సమర్ధుడుకాలేడు దీనికి సంబంధించి ప్రమాణాన్ని చూద్దాం.

**బ్రహ్మ గంధర్వ మానుష్య భాగత్రయ విభాజితమ్ ।**
**కారయేత్ మతిమాన్ శిల్పీ కల్పనార్హ పృథుక్రియమ్ ॥**

అని విశ్వకర్మ ప్రకాశికలో తెలుపబడినది.

**1వ దైన దేవభాగము ( దీనినే బ్రహ్మభాగము అనికూడా అంటారు)** నందు ఎవరైనా వచ్చినప్పుడు కూర్చోవడానికి, అతిథిఅభ్యాగతులుకు ఆదరణ చేయడానికి, ఎప్పుడైనా చేసుకునే పూజాకార్యములు మొదలైన వాటికి ఉపయోగించాలి.

**2 వ దైన గంధర్వభాగము**పడకగదులగాను, పిల్లలకు స్టడీరూములు, రహస్య మందిరములు మొదలైనవాటికి వాడుకోవాలి.

**3 వదైన మనుష్యభాగము** నందు మనుష్యసంబంధమైన అనగా నిత్యము ఆచ రించే పూజలు, వంటలు, భోజనము, కాలకృత్యములు మొదలైనవాటికి ఉపయో గించాలి, దీని విషయమై విశ్వకర్మ ప్రకాశికయందు చాలా విపులముగానున్నది.

ఇప్పుడు సింహద్వారానుగుణముగా తెలుసుకుందాము.

**1. తూర్పు సింహద్వారము అనుకుందాం :** అప్పుడు తూర్పునుండి పడమరకు మొత్తం ఇంటిని మూడుభాగములు చేయగా వెనుకవైపు నైఋతి, వాయవ్య దిశలలో వంటగదులు ఏర్పాటు చేసుకోవాలని తెలుస్తోంది.

**2. దక్షిణ సింహద్వారము అనుకుందాం :** అప్పుడు దక్షిణం నుండి ఉత్తరమునకు మొత్తం ఇంటిని మూడుభాగములు చేయగా వెనుకవైపు వాయవ్య, ఈశాన్య దిశ లలో వంటగదులు ఏర్పాటు చేసుకోవాలని తెలుస్తోంది.

**3. పడమర సింహద్వారము అనుకుందాం :** అప్పుడు పడమర నుండి తూర్పుకు మొత్తం ఇంటిని మూడుభాగములు చేయగా వెనుకవైపు ఈశాన్య,ఆగ్నేయ దిశ లలో వంటగదులు ఏర్పాటు చేసుకోవాలని తెలుస్తోంది.

**4. ఉత్తర సింహద్వారము అనుకుందాం :** అప్పుడు ఉత్తరము నుండి దక్షిణమున కు మొత్తం ఇంటిని మూడుభాగములు చేయగా వెనుకవైపు ఆగ్నేయ, వాయవ్య దిశలలో వంటగదులు ఏర్పాటు చేసుకోవాలని తెలుస్తోంది.

సింహద్వారములను బట్టి వంటగదులు మారుతూంటాయి. రచయిత వాయ వ్యము వంటకు పనికిరాదు అన్నారు. గృహబలం రచయితకు గృహభాగత్రయ విధానంలో అనుభవం లేకపోవడంవల్ల,సరియైన ప్రామాణికగ్రంధాలుచదవక పోవడం వల్ల తను చదివిందే నిజమనుకుని వ్రాశారనితోస్తోంది. కానీ యదార్ధము నకు 4 విదిశలలోనూ వంట చేయవచ్చును. అయితే వంటచేసేవారి ముఖము తూర్పుకు ఉండునట్లుగా మాత్రం చూసుకోవాలి. ఏగదిలో వంటచేసినా ఇదే ప్రమాణ ము పాటించాలి. అంతేగాని అందరికీ, అన్ని సింహద్వారముల వార్కి ఆగ్నేయములోనే వంట చేయాలని సూచించుట శాస్త్రయుక్తము కాదు.

చాలామంది దృష్టిలో ఆగ్నేయమునకు అగ్నిదేవుడు అధిపతి అందుకే అక్కడ వంట చేయాలనే భావనతో ఉండి చెప్తున్నారు. ఆగ్నేయము అంటే వంట చేయాలని అర్ధంకాదు. సూర్యుడు ఉదయించినతరువాత ఈశాన్య తూర్పునుండి క్రమేపి ఆగ్నేయమువైపు నడకసాగిస్తూండగా కిరణములు అధికవేడిమిని ప్రసరిం పచేస్తాయి, అందుకే ఆ దిశకు ఆగ్నేయము అని పేరువచ్చింది. వంటచేయాలని అభిప్రాయముకాదు. ఈ విషయాలలో నేటి వాస్తు పండితులకు శాస్త్రముపై గట్టి అవగాహన లేకపోవడం వల్ల అక్కరలేని విషయాలు పుట్టుకొస్తున్నాయి.

ఇక్కడే ఇంకో అనుమానము వస్తుంది. ఈశాన్యములో వంట చేయవచ్చా అని, " **ఈశాన్యాం పచనాలయం** " అన్నది శాస్త్ర ప్రమాణం, ఈశాన్యదిశలో కూడా వంట చేయవచ్చనని వాస్తు గ్రంధములలో కలదు. ముఖ్యంగా దక్షిణ సింహద్వారము వార్కి ఈశాన్యములో వంటగది ప్రశస్తమని ప్రమాణంకలదు. ఈశాన్యములో వంటచేస్తే నాశనమయిపోతారు చాలామందిని చూశాము అని వాదిస్తారు నేటివాస్తుపండితులు, అది ఈశాన్యములో వంటవల్లకాదు వీళ్లుచెప్పే ఇంటి నిర్మాణము వల్ల పాడయినవారు ఎక్కువ. శాస్త్రప్రమాణముగా ఇల్లుకట్టి వంటగదులను నిర్మిస్తే ఏ సమస్యరాదు. ....... స్వస్తి ......

వేముల శ్రీహరిచౌదరి
పంచాంగకర్త, పురోహితులు,
తెనాలి

# ముహూర్తాలలో గమనించాల్సినవి

వాస్తవంగా ఆలోచిస్తే ప్రతీ పంచాంగమునందు ఇచ్చేముహూర్తములు అందరికి ఒకలాగే ఫలమును ఇచ్చునా అనే సందేహం కలుగకమానదు. ఒకే ముహూర్తము అందరికి యోగ్యము కాదు.పుట్టిన జన్మలగ్న,జన్మరాశిని అనుసరించి ముహూర్తము నిర్ణయించవలసి వస్తుంది. అయితే ముహూర్త సమయానికి ఉండే గ్రహబలాలవల్ల అందరూ ఒకే ముహూర్తంలో ఆచరించినా కాలక్రమంలో అవి సత్ఫలితాలను ఇచ్చుట లేదని పరిశీలనలో తేలుతోంది. జాగ్రత్తగా ముహూర్త నిర్ణయం చేస్తే భవిష్యత్తులో ప్రమాదములు సంభవించవు. వాటిని వివరించుటకే మా ప్రయత్నం.

1. మన జన్మ లగ్నానికి ముహూర్త లగ్నము అష్టమ,షష్టమ, వ్యయము, ద్విర్ద్వాదశము కారాదు. మిత్రత్వము ఉన్నప్పుడు దోషంకాదు.
2. లగ్న బలం, గ్రహ బలం శుభప్రదముగా ఉన్నప్పుడు పంచక రహితము చూడక్కరలేదు. అష్టమ,షష్ట,వ్యయ,రిఃఫ చంద్రుడు,షష్ఠ శుక్రుడు ఇలా ఒకటేమిటి ప్రతీ విషయాన్ని ప్రామాణికసూత్రాల ఆధారంగా సూక్ష్మ పరిశీలన చేయగా అనేక విషయాలు మనకు గోచరిస్తాయి.అందులో కొన్నిటిని ఇస్తున్నాము.

ఇక రహితం విషయంలోకూడా చాలా సూక్ష్మపరిశీలన జరగవలసిఉన్నది.

1) రవి యోగప్రదుడైన లగ్నాలకు రాజ పంచకము,

2) చంద్రుడు యోగప్రదుడైన లగ్నాలకు వసుపంచకము,

3) కుజుడు యోగప్రదుడైన లగ్నాలకు అగ్ని,రాజపంచకము,

4) గురుడు యోగప్రదుడైన లగ్నాలకు మృత్యు పంచకమయినా శుభమే.

5) శని యోగప్రదుడైన లగ్నాలకు మృత్యుపంచకమయినా శుభమే.

**ఉదా :**తులా లగ్నమునందు ముహూర్తమయి మృత్యు పంచకమైనా దోషము ఉండదు. ఎందుకనగా తులాలగ్నానికి శని రాజయోగ కారకుడు కనుక,మృత్యువుకు శని అధిపతి కనుక చెడు చేయడు.మేష లగ్నంలో ముహూర్తం ఉండి మృత్యు పంచకము అయితే పూర్తి దోషము ఉండును.మేషలగ్నానికి శని పాపి కనుక. ఇలానే అన్ని లగ్నాలకు చూచుకునేది. ఇంకా

1) రవి యోగ ప్రదుడైనప్పుడు జన్మతారలోనూ,

2) రాహువు యోగప్రదుడైనప్పుడు విపత్తారలోనూ,

3) కేతువు యోగప్రదుడైనప్పుడు ప్రత్యక్తారలోనూ,

4) శని యోగప్రదుడైనప్పుడు నైధనతారలోనూ ముహూర్తము శుభమే.

5) రవి యోగప్రదుడు కానప్పుడు జన్మతారలోనూ,

6) కుజుడు యోగప్రదుడు కానప్పుడు పరమైత్ర తారలోనూ,

7) గురుడు యోగ ప్రదుడు కానప్పుడు క్షేమతారలోనూ,

8) బుధుడు యోగప్రదుడు కానప్పుడు సంపత్తారలోనూ,

9) చంద్రుడు యోగ ప్రదుడు కానప్పుడు సాధన తారలోనూ ముహూర్తం దోషము.

ప్రతీవిషయం వెతికితే చాలా సూక్ష్మమైన అంశాలు బయటకువస్తాయి. అయితే ఈ విషయాలు గ్రంథాలలోకనిపించవు. పరిశీలనలో మాత్రమేతేలతాయి. ఇలాచెప్తే చాలా విషయాలు ఉంటాయి. ఒక పెద్ద గ్రంథమే అవుతుంది. పరిశీలన కొరకు క్లుప్తంగా ఇవ్వబడినది. ఎవరిమటుకువారు పరిశీలించి తెలుసుకోవాలి. కేవలం శాస్త్రీయ అభిప్రాయం మాత్రమే.

మనజాతకం బాగోనప్పుడు మంచిముహూర్తమయినా ఫలవంతము కాజాలదు. నైధనతారలో ముహూర్తం ఉండి శని బలవత్తరమయితే ముహూర్తము ఆచరించవచ్చు. ఎట్టి అభ్యంతరమూ లేదు.

లగ్న-సప్తమ మందు గురుడుంటే లక్షదోషాలు పోతాయనేది నానుడి మాత్రమే. అదే గురుడు రాశిచక్రంలో లగ్నమందుండి అంశ చక్రాదులలో నీచలో ఉన్నప్పుడు ఆ ముహూర్తము గురుబలాన్ని పొందినట్లుకాదు. ఇలాఎన్నో విషయాలు పెద్దల ద్వారాగ్రహించవచ్చు.

లగ్న,హెూర,ద్రేక్కాణ,నవాంశ,ద్వాదశాంశ,త్రింశాంశ అనే 6 చక్రాలు శుద్ధిగా ఉండాలని శాస్త్ర నిర్ణయం. కావాలంటే ఒక్కసారి వివాహంలో పఠించే చూర్ణికలో చివరన చూడండి. కేవలం పంచాంగంలో ఉన్నాయని ముహూర్తం పెడితే అదిసమాజానికి మేలుచేయదు.

ముహూర్తం తప్పుగా నిర్ణయిస్తే కొన్ని కుటుంబాలపై ప్రభావం చూపుతుంది. ఆ తప్పు మనల్ని వెంటాడుతుంది. యజమానుల శాపం తగులుతుంది.

... శుభమ్ ...

# ముహూర్తము - ప్రాధాన్యత

K. Hanumantharao
Katakoteswaram

శుభకరమైన కాలముయొక్క సరియగుస్థితిని తెలుసుకోవడమే ముహూర్తమంటే. అనంతమైన సాగరంలో అమృతబిందువులు ఎలాలభిస్తాయో అటులనే అనంతమైనకాలంలో కూడా అమృతకిరణప్రసారంతో కూడినకాలాన్ని గణనచేయడమే ముహూర్తమంటే. ఇట్టి ముహూర్తం గురించి శ్రీకాళిదాసు కాలామృతంలో

**వేయి పద్మదళాలు వరుసగాపేర్చి వాటిలో సన్నని బంగారు చువ్వ గ్రుచ్చితే ఒక దళంలో ఆ చువ్వగ్రుచ్చుకునే కాలమెంతో ఆ కాలమే ముహూర్తముఅని అంటాడు. ఇటువంటి కాలమును తెలియుట ఒక్క బ్రహ్మకే సాధ్యము. మానవునకు సాధ్యము కాదు. కానీ ప్రయత్న పూర్వకంగా ఆ సమయమును సాధించుటయే మానవునిప్రజ్ఞ. అటువంటివాడే నిజమైన దైవజ్ఞుడు.**

ప్రస్తుతకాలంలో ముహూర్తమంటున్నాం గాని ఈ ముహూర్తానికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తించడము లేదు. ఒక్కొక్క ముహూర్తము రెండుగంటల వ్యవధిని కూడా చూపిస్తున్నారు. ఇక పురోహితులు ఏ పంచాంగములో ముహూర్తములు ఎక్కువఉంటాయో ఆ పంచాంగమునే అనుసరిస్తూ ముహూర్తము యొక్క ప్రాధాన్యతను చూచుటలేదు. ప్రజల బాగోగులు పట్టించుకోవటంలేదు.

గ్రహబలములు, అష్టమశుద్ధి అనేవి ప్రాధమికసూత్రాలు. అలానే లగ్నములో పాప గ్రహములున్న ముహూర్తములను ఇస్తున్నారు. రాహు-కేతువులు ఛాయాగ్రహాలు తప్పు లేదనే మాటలు కూడా వినిపిస్తున్నాయి.

కొందరు వివాహ,దేవతా ప్రతిష్ట, ఉపనయనమందు లగ్న, సప్తమములందు రాహు - కేతువులుంటే దోషము కాదని ముహూర్తదర్పణము 120 పేజీలోని 251 శ్లోకం చూపి తప్పించుకుంటున్నారు. కానీ వీళ్ళే ఆపైన ఉండే 250 శ్లోకం చూడలేదనుకుంటా లగ్న, సప్తమములందు రాహు - కేతువులుంటే దోషము కాదని కొందరు మాత్రమే అంగీకరిస్తున్నారని, కొందరు అంగీకరించుటలేదు అని వ్రాస్తూ త్రిస్కందాత్మక వేత్తలైనవారు అనగా గణిత, సంహిత, ఫలిత భాగములయందు శాస్త్రపాండిత్యము కలవారు, విజ్ఞులు లగ్న, సప్తమములందు రాహు - కేతువులుంటే దోషము కనుక వదిలి వేయవలెనని స్పష్టంగా తెలిపియున్నది. దయచేసి గమనించండి.

ఫలితభాగంలో మహాదశా ఫలితాలు ఇచ్చే ఛాయా గ్రహాలు ఇక్కడ తప్పుకుంటాయా...? గ్రహాలు ఒకచోట ఒకవిధంగాను, వేరొకచోట ఫలితం ఒకవిధంగా ఉంటాయా? ఒక పర్యాయం పరిశీలించి చూడండి. మనం పెట్టే ముహూర్తముల ఫలితాలు ఎలా జరిగినవి అనే విషయాన్ని ఎప్పుడైనా పరిశీలించారా? కాబట్టి ముహూర్త విషయాలలో తగుజాగ్రత్తలు తీసుకుని ఇతరులకుఅపకారము కానిపద్ధతిలో ముహూర్తములను నిర్ణయించి లోక కల్యాణమును కాంక్షించాలని కోరుకుంటున్నాము.

జాతకము బాగుండక పోయినా ముహూర్తము బాగుంటే ఎక్కువ మేలు కలుగుతుందని మన పెద్దల విశ్వాసం.

**అయం ముహూర్త శ్శుభ ముహూర్తోస్తు**